ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 5, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

# తాండ్రియాల్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**కథలాపూర్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం తాండ్రియాల్ గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై రవికిరణ్ ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 7,115 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో చట్టవిరుద్ధంగా పేకాట నిర్వహించినా, ఆడినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.




## రాజ్‌కుమార్ కుటుంబానికి

# పోలీసుల చేయూత

### – కుమార్తెల పేరుపై రూ.60 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్



**వీణవంక, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాజ్‌కుమార్ కుటుంబానికి వీణవంక పోలీసులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. బాధితుడి ఇద్దరు కుమార్తెల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి పేరుపై రూ. 60 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఏర్పాటు చేసి మంగళవారం పత్రాలను అందజేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ కార్పెంటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సుమారు మూడు నెలల క్రితం గన్ముకుల గ్రామంలో ఓ ఇంటికి పెయింటింగ్ పనులు చేస్తున్న సమయంలో సమీపంలోని 11 కేవీ విద్యుత్ లైన్ కారణంగా ప్రమాదానికి గురయ్యాడు. పనులు ప్రారంభించే ముందు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఇంటి యజమానిని కోరగా, ఇప్పటికే కరెంట్ నిలిపివేశామని చెప్పడంతో పనులు ప్రారంభించాడు. అయితే అనుకోకుండా విద్యుత్ లైన్ తగలడంతో తీవ్రంగా గాయపడి రెండు కాళు ,, ఒక చేయి కోల్పోయాడు. దీంతో కుటుంబం తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందుల్లో పడింది. ఈ పరిస్థితిని గుర్తించిన వీణవంక రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్ఐ ఆవుల తిరుపతి మానవతా దృక్పథంతో సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. హుజురాబాద్ ఏసీపి మాధవి ముఖ్య అతిథిగా హాజరై రాజ్‌కుమార్ కుమార్తెల పేరుపై రూ. 60 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, రాజ్‌కుమార్ కుటుంబ పరిస్థితి ఎంతో బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ఈ డిపాజిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా స్థోమత కలిగిన దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి సహాయం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీణవంక రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్ఐ ఆవుల తిరుపతి, కేశపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతికుమార్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు చూపిన మానవతా దృక్పథాన్ని స్థానికులు అభినందించారు.






# సముద్రాలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## – సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధి దారులు

**గంభీరావుపేట జూలై ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి);** గంభీరావు పేట మండలం సముద్రలింగాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్నీ ఏఎంసీ చైర్మెన్ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి మంగళవారం ప్రారంభించారు, ఈ సందర్భం గా ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని కతీజ సయ్యద్ ల ఇరవై ఏండ్ల స్వంతింటి కల సాకారం చేసిందని అన్నారు,గుడి సెలు లేని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమనీ అన్నారు,ఈ నెలలో రెండు లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు కు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మ హేందర్ రెడ్డి పంపించిన సారె



చీర ను లబ్ధిదారులకు అందజేశారు, స్వంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి కేకే మ హేందర్ రెడ్డి లకు లబ్ధిదారులు కతీజా సయ్యద్ లు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూరెల్లి రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పూజం భూమరాజం నాయకులు కిషన్ గౌడ్,వేణుగోపాల్ గౌడ్ ,ప్రవీణ్ నాయక్ ,గణేష్,దేవయ్య,నాంపల్లి,తిరుపతి,రాంరెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పామాయిల్ అనుకూలం

## –ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం
## –- మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పామాయిల్ సాగుకు ఇదే అత్యంత అనుకూల సమయమని, రైతులు వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము సూచించారు. మంగళవారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, పెద్ద బొంకూర్ శివార్లలో సాగవుతున్న పామాయిల్, బీర, కీరదోసతో పాటు వివిధ కూరగాయల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్ల తోటలు, పామాయిల్, పూల తోటల సాగు చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలైన డ్రిప్, స్ప్రింక్లర్, పండ్ల తోటలు, కూరగాయల సాగుకు సంబంధించిన రాయితీలు, సబ్సిడీలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రీ (పంటల నమోదు) పూర్తి చేసుకోవాలని తెలిపారు. బోర్లు, బావుల కింద డ్రిప్ సేద్యంతో ఉద్యాన పంటలు సాగు చేస్తే నీటి వినియోగం తగ్గడంతో పాటు దిగుబడులు కూడా మెరుగుపడతాయని వివరించారు. ప్రస్తుతం పామాయిల్ మొక్కలు నాటేందుకు అనువైన సమయమని పేర్కొన్న ఆయన, కూరగాయల సాగులో మల్చింగ్ విధానాన్ని అనుసరిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఫార్మ్ పాండ్స్ అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలువల తిరుపతి, ఉద్యాన రైతులు అడిచర్ల శంకరయ్య, రాజేశం, తిరుపతి వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అప్రమత్తతే రక్షణ

## – మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించిన మహిళల రక్షణ బృందం

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకుని అప్రమత్తంగా ఉంటేనే నేరాలను అరికట్టవచ్చని పెద్దపల్లి మహిళల రక్షణ బృందం బాధ్యులు ఉప పోలీసు అధికారి లావణ్య అన్నారు. రామగుండం పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం పెద్దపల్లిలోని మహిళల శిక్షణ కేంద్రంలో మహిళల రక్షణ బృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, సామాజిక మాధ్యమాల ప్రభావం, మహిళలు పాటించాల్సిన ప్రవర్తనా నియమాలు, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, అంతర్జాల మోసాల నివారణపై వివరించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ప్రతిరోజూ బస్ నిలయాలు, ప్రధాన కూడళ్లు, జనసమ్మర్థ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో మహిళల రక్షణ బృందం నిరంతరం నిఘా నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా 6303923700 నంబర్‌కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా



ఉంచుతామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు వెంటనే సమాచారం ఇవ్వాలని, అంతర్జాల మోసాలకు గురైతే 1930 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణాల సమయంలో మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీసు రూపొందించిన టి--సేఫ్ మొబైల్ సేవను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళల రక్షణ బృందం సభ్యులు సురేష్, మౌనిక, స్నేహలతతో పాటు శిక్షణ కేంద్రంలోని మహిళలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం.. స్వయంగా రంగంలోకి దిగిన వార్డు మెంబర్ !



**కోనరావుపేట, ఆగస్ట్. 4 (ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం మలకపేటగ్రామంలోని 5వ వార్డులో పేరుకుపోయిన సమస్యలపై స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకొని సర్పంచ్ ,కార్యదర్శి,దీంతో విసిగివేయిన 5వ వార్డు మెంబర్ పరశురాములు స్వయంగా రంగంలోకి దిగారు. వార్డులో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, పిచ్చి గడ్డి వల్ల దోమల తీవ్రత పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో.. ఆయన స్వయంగా పిచికారీ పంపు భుజాన వేసుకొ ని గడ్డి మందు పిచికారీ చేశారు. వార్డు మెంబర్ మాటాడుతూ:”మా వార్డు ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత మాకు ముఖ్యం. పంచాయతీ అధికారులు, నాయకులు స్పందించకపోయినా.. ప్రజా ప్రతినిధిగా నా బాధ్యతను నెరవేరుస్తున్నాను. ఇకనైనా అధికారులు స్పం దించి వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వార్డు ప్రజల క్షేమం కోసం స్వయంగా శ్రమించిన వార్డు మెంబర్ పరశురాములును, స్థానిక ప్రజలు విశేషంగా అభినందించారు.

# గంభీరావుపేట మండలం, ఏగువ మానేరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – తహసిల్దార్ మారుతి రెడ్డి

**గంభీరావుపేట ఆగస్టు 4 ,(ప్రజా జ్యోతి) ;** గంభీరావుపేట మండల ప్రజలకు తహసిల్దార్ మారుతి రెడ్డి మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎగువ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుండి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు, వాగు వైపు ఎవరు వెళ్ళకూడదు మరియు వాగు పరిసరాలలో ఎటువంటి పశువులను అవతలి గట్టుకు మేతకు తీసుకువెళ్లడం గానీ కట్టివేయడం గానీ కూడా చేయకూడదని తెలిపారు. గంభీరావుపేట మండల పంచాయితి కార్యదర్శులకు, తగు ముందస్తు చర్యలు మరియు గ్రామాలలో ప్రజలందరికి తెలిసే విధంగా టాంటాం చేయించాలని తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్‌లో 13 వాణిజ్య దుకాణాల అద్దె కేటాయింపునకు గడువు పొడిగింప

## –. ఆగస్టు 13 వరకు దరఖాస్తుల స్వీకరణ

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో నూతనంగా నిర్మించిన 13 వాణిజ్య దుకాణాలను అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా కేటాయించేందుకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో, మొత్తం 13 దుకాణాల్లో వెనుకబడిన తరగతులకు 3, షెడ్యూల్డ్ కులాలకు 2, షెడ్యూల్డ్ తెగలకు 1, ఇతర వర్గాలకు 7 దుకాణాలను రిజర్వేషన్ నిబంధనల ప్రకారం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి దుకాణానికి ప్రభుత్వం నిర్ణయించిన నెలవారీ అద్దె రూ. 15,462గా నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాల విక్రయం ఆగస్టు 13 మధ్యాహ్నం 2 గంటల వరకు, దరఖాస్తుల స్వీకరణ అదే రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఆసక్తి గల వారు రూ. 3,000 చెల్లించి దరఖాస్తు పత్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యాలయ పనివేళల్లో పొందవచ్చని తెలిపారు. అనంతరం నిర్వహించే బహిరంగ వేలంలో అర్హులు పాల్గొనవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం 7330733 468, 7330733 318 నంబర్లను సంప్రదించాలని చైర్మన్ కూర మల్లారెడ్డి కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు – 4 ప్రజా జ్యోతి:** పెద్దపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారి (ఏటీఓ)గా విధులు నిర్వహిస్తున్న కె. రమేష్‌కు ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించబడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై స్వల్పంగా చర్చించారు.

## గాయపడిన బాలసాని సమ్మయ్య గౌడ్‌ను పరామర్శించిన గోపగోని సారయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామానికి చెందిన బాలసాని సమ్మయ్య గౌడ్ చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలుకు తీవ్ర గాయమై ఎముక విరిగింది. దీంతో ఆయన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయిం చుకుని చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాల్వశ్రీరాంపూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గోపగోని సాంయ్య గౌడ్ మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సమ్మయ్య గౌడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యులతో మాటాడిన గోపగోని సారయ్య గౌడ్, సమ్మయ్యకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ లో మిస్సింగ్...కరీంనగర్ లో ప్రత్యేక్షం

– తప్పిపోయిన మహిళకు అండగా రూరల్ పోలీసులు




**కరీంనగర్ క్రైం, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి):** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో తప్పిపోయిన రూపా రాథోర్ (35) అనే మహిళను కరీంనగర్ రూరల్ పోలీసులు గుర్తించి అండగా నిలిచారు. కరీంనగర్ రూరల్ సిఐ నిరం జన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇరుకుల్ల గ్రామ శివారులో మంగళవారం ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన రూపా రాథోర్ అనే మహిళ ఒంటరిగా సంచరిస్తుండగా ఆమెను పోలీసులు గుర్తించారు, ఆమెను విచా రించగా కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయి నట్లు తెలిపింది. కుటుంబ సభ్యులను సంప్రదించగా ఉత్తరాఖండ్‌లో ఇప్పటికే మిస్సింగ్ కేసు నమోదైనట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమెను శక్తి కేంద్రంలో సురక్షితంగా ఉంచినట్లు కుటుంబ సభ్యులు వచ్చిన అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి అప్పగించనున్నట్లు సిఐ తెలిపారు.

# సంకల్ప సభను విజయవంతం చేయాలి

### -ఆగస్టు 6న సరూర్‌నగర్‌లో సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ
### -టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్




**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సంకల్ప సభ -- సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ'లను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో 'సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ' పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సభ లక్ష్యాలు, మేనిఫెస్టో ముఖ్యాంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతే సంకల్ప సభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదని, ఇకపై బీసీ సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల ఐక్యతకు ఈ సభ వేదిక కానుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యాలతో రూపొందించిన 'పాంచజన్యం' మేనిఫెస్టోను సభలో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఇందులో పేద విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణ సదుపాయం, రైతులకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు, వెనుకబడిన వర్గాలకు ఉచిత వైద్య సేవలు వంటి అంశాలు ఉన్నాయని వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి సుమారు 300 మంది కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా సభకు హాజరవుతారని సలేంద్ర కొమురయ్య యాదవ్ తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సంకల్ప సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సిరవేణి స్వప్న, గడ్డం లక్ష్మి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగోని శంకరయ్య, ఉత్సం శ్రీనివాస్, కల్వల తిరుపతి, సీహెచ్ హన్మండ్లు, గంధం శంకర్, కే. రవీందర్, బి మహేష్ గౌడ్, ఆనంద్, పల్లె శ్రీనివాస్, ఎన్ కిట్టు, ఈ స్వామి, జి సాగర్, బి కమలాకర్, పి సది, బి కనుకయ్య, ఉప్పు గట్టయ్య పటేల్, ఎన్ స్వామి, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సభను విజయవంతం చేయండి

### -6న గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో వర్ధంతి సభ నిర్వహణ
### -కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** ప్రజాకవి, విప్లవ గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు రవీంద్ర భారతిభవన్లో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు దళిత లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేసారు. గద్దర్ ఆశయాలు, ఆయన ప్రజా ఉద్యమాలకు అందించిన సేవలు, సాహిత్య వారసత్వంపై ప్రముఖులు ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, గద్దర్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గద్దర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా చైతన్య మార్గాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సభకు ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య తెలంగాణ ఉద్యమకారుల ఝఎ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు ప్రజా సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, కె. రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బుంగకు మరమ్మతులు చేసిన అధికారులు, నాయకులు.

**కోనరావుపేట, ఆగస్టు 04(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని మూలవాగు ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద కట్టకు బుంగ పడంతో సమాచారం తెలిసిన వెంటనే స్థానిక గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కి సమాచారం ఇవ్వడంతో కలెక్టర్ ఆదేశాలతో కోనరావుపేట తహశీల్దార్ వరలక్ష్మి, రెవెన్యూ ఇనిస్పెక్టట్ సందనగిరి సంతోష్, నీటిపారుదల శాఖ ఈ ఈ దయాకర్, డి ఈ కృష్ణరెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం మరియు పాలకవర్గం, నాయకులు, ఇరిగేషన్ సిబ్బంది కలిసి జెసిబి ట్రాక్టర్లలతో బుంగపై మట్టిపోసి పూడ్చి, ఇసుక బస్తాలు వేసి మరమ్మతుల్లు చేశారు. దీనితో ఎవరు బయపడనవసరం లేదనిధికారులు తెలిపారు.



# హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్.. బీఆర్ఎస్‌లోకి ముగ్గురు సర్పంచ్‌ల చేరిక



ఇల్లందకుంట ఆగస్టు 4 (ప్రజాజ్యోతి:) ఇల్లందకుంట మండలంలో బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మండలానికి చెందిన ముగ్గురు సర్పంచ్‌లు బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిరిసేడు గ్రామ సర్పంచ్ కుమార్--శ్యామల, వంతడుపుల గ్రామ సర్పంచ్ రాజేష్--మాధవి, టేకుర్తి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కేటీఆర్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే బీజేపీ కూడా ప్రజా సమస్యలను పక్కనబెట్టి రాజకీయాలకే పరిమితమైందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, గ్రామస్థాయిలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరనున్నారని వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ మళ్లీ నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నవారు, హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని, ఆయన నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి లో పేకాట స్థావరం పై దాడి ఏడుగురుపై కేసు నమోదు...



ఎల్లారెడ్డిపేట ఆగస్టు 4 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో ఒక ఇంటిలో పేకాట జోరం నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం మేరకు నిన్న రాత్రి సుమారు 11:30 ప్రాంతంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తన సిబ్బంది కలిసి ఆకస్మికంగా పేకాట స్థావరంపై దాడి నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు ప్లేయింగ్ కార్డ్స్ తో ఆట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ప్లేయింగ్ కార్డ్స్ ను మరియు నగదు 4050/-రూపాయలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

# వాగోడు--రామన్నపల్లెలో గ్రామ సభలో రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు

ఇల్లందకుంట, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలంలోని వాగోడు--రామన్నపల్లె గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బావుల ు, బోర్లు, కాలువల కింద సాగు చేసే రైతులు తక్కువ నీటితో పండే కూరగాయలు, పప్పు ధాన్యాలు, నూనెగింజల పంటలు తదితర ప్రత్యామ్నా య పంటలను సాగు చేయాలని కోరారు. అలాగే బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్) పథకాల కోసం రైతులు దరఖాస్తు చేసుకుని నీటి పొదుపు సాంకేతికతలను



వినియోగిస్తూ పంటలు సాగు చేయాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ శాస్త్రీయ విధానాలను అనుసరిస్తే తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లోనూ మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులకు వివరించారు

# విద్యార్థులకు వైద్య పరీక్షలు..



గంభీరావుపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రాష్ట్రీయ బాల్య స్వస్థ కార్యక్రమంలో భాగంగాఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితి, ఎత్తు, బరువు, కంటి చూపు, దంతాలు తదితర అంశాలను పరీక్షించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించింది. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ , అఖిల, పవిత్ర శిరీష, ఆశాలుపాల్గొని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.

## పిల్లలకు పెన్నులు పంపిణీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ చిగురు నరేష్



ముస్తాబాద్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో నిర్వహించిన బాలల గ్రామసభ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకంగా గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి చిరు కానుకగా పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్‌తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి బంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించి భోజనాన్ని రుచి చూసి పరీక్షించారు. విద్యార్థులకు పోషకాహారం, నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పిల్లలతో కలిసి భోజనం చేయడం ద్వారా వారికి ఆత్మీయతను కల్పించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై ప్రత్యక్షంగా అవగాహన పొందినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, పాఠశాలలో అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్, జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి నవ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, వార్డు సభ్యుడు మారెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి అందరూ బంతి భోజనం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 19 మందికి న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ముస్తాబాద్, ఆగస్టు 4: ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల oలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్



అఫిజా ఆధ్వర్యంలో19 మంది లబ్ధిదారులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అఫిజా మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్లను సద్వినియో గం చేసుకోవాలని తెలిపారు ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్ జ్యోతి, సూపర్వైజర్లు భూమయ్య, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# రంగరావుపల్లిలో గ్రామ సభ



గంగాధర ఆగస్టు 04: (ప్రజా జ్యోతి) గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాసరి శంకరయ్య అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా తాగునీరు క్లోరినేషన్, వీధిలైట్లు, చెత్తాచెదారాలు తొలగింపు, పరిశుభ్రత, ప్రజల అవసరాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ ఇంటింటికీ తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవ బహదూర్ రెడ్డి, కార్య దర్శి మౌనిక, కురిక్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



గంగాధర ఆగస్టు 04: (ప్రజా జ్యోతి) గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కడారి రేణుకా హాజరై, మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించాలని, తల్లి పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ మణెమ్మ, సూపర్ వైజర్ సంతోషిని, అంగన్వాడీ టీచర్స్ అరుణ, వెంకటవ్వ, గ్రామ పెద్ద కడారి కనుకయ్య పాల్గొన్నారు.

## వాల్లభపూర్ గ్రామ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం పాలకవర్గానికి ఘన సన్మానం



వీణవంక, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వాల్లభపూర్ గ్రామ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు, సంఘ సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా పల్లెబోయిన కొమురయ్య (రాజకుమార్), ఉపాధ్యక్షుడిగా బోంకూరి రవి, కార్యదర్శిగా న్యాలి ఉమేష్, డైరెక్టర్‌గా వీరబోయిన సతీష్, పల్లెబోయిన రాజకుమార్ ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలు, గొర్రెల పెంపకదారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యాదవ సంఘ నాయకులు, గొర్రెల పెంపకదారులు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్తాబాద్‌లో గ్రామపంచాయతీ భవనం రంగుల వివాదం -- బీజేపీ ఆందోళన



ముస్తాబాద్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ భవనం రంగుల అంశం రాజకీయంగా వివాదాస్పదంగా మారింది. గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భవనానికి వేసిన కాషాయ రంగును అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొలగించి ఆకుపచ్చ రంగు వేయించారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలి, అధికారుల జాప్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. బీజేపీ నాయకుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆకుపచ్చ రంగును తొలగించి, ఎలాంటి రాజకీయ పార్టీని సూచించని విధంగా తెలుపు రంగు వేయించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘటన స్థలానికి చేరుకున్న బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భవనాలకు పింక్ రంగులు వేసినప్పుడు అభ్యంతరం చెప్పని కాంగ్రెస్ పార్టీ, కేవలం పది రోజుల క్రితం వేసిన కాషాయ రంగుపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించడం ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు ఆకుపచ్చ రంగుపై అంత మమకారం ఎందుకని, కాషాయ రంగు అంటే ఎందుకంత వ్యతిరేకత ఉందని నిలదీశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీ భవనాలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఒకే విధమైన స్టాండర్డ్ రంగులు మాత్రమే వేయాలని, రాజకీయ పార్టీలను సూచించే ఎలాంటి రంగులు ఉపయోగించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామంలో లేని సమయంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తాళాలు పగులగొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీఓ లచ్చలుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపి, పద్మక్క శ్రీనివాసరావు, మెంగని మహేందర్, సత్తయ్య, తిరుపతి, రాంగోపాల్, వినయ్, రాజేష్‌తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనకు సంఘీభావం తెలిపారు.

# తరిగిపోతున్న. గంగారం గ్రామ. కోతి గట్టు గుట్ట.

### -గోరంత పర్మిషన్తో. గుట్టను తరలింపు.
### - చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న .మైనింగ్ రెవెన్యూ. అధికారులు



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .గంగారం గ్రామ శివారులో గల. కోతి గట్టు గుట్ట అక్రమంగా తరలిస్తున్న రెవెన్యూ మైనింగ్ అధికారులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్లు. ట్రాక్టర్ల ద్వారా. యధాచగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయం చేసే విధంగా చేస్తున్నారు .కొంతమంది రాజకీయ నాయకుల అండ దండలతో యధాచగా ఈ దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో రోడ్లపై ట్రాక్టర్లు టిప్పర్లు నడిపించడంతో కోట్లాది విలువచేసే రోడ్లు చెడిపోయే పరిస్థితి ఉంది, ఇటీవల గ్రామస్తులు అడ్డుకున్న గ్రామస్తులను బేఖాతారు చేస్తూ . దందా కొనసాగిస్తున్నారంటే. వారికి రాజకీయ. అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుంది .ప్రకృతిని కాపాడాల్సిన అధికారపాలకులు. మామూలు పుచ్చుకొని ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మామూలు పుచ్చుకోకుంటే చూస్తూ ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు .చర్య తీసుకుని కోతి గుట్ట గట్టును కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టాలి

### - జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) బిడ్డ పుట్టిన గంటలోపలే శిశువుకు తల్లి పాలు పట్టించాలని, అప్పుడే బిడ్డ జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి అన్నారు. కరీంనగర్ లోని జ్యోతి నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ మాట్లాడుతూ గంటలోపు ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమని అన్నారు. తల్లిపాలల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, శిశువు పుట్టిన ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు తప్ప ఎటువంటి ఆహారము ఇవ్వకూడదని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం బిడ్డ ఎదుగుదలకు చక్కని ఆహారమని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు బలవర్ధక ఆహారం తీసుకోవాలని, బిడ్డకు అది



ఆరోగ్యకరమని అన్నారు. తల్లిపాలు ఇవ్వడంలో కుటుంబ సభ్యుల సహకారం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ మహేష్, అంగన్వాడీ సిబ్బంది, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

**– రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులను పరిశీలించిన విప్**
**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ,ఆగష్టు,4:ప్రజాజ్యోతి.** శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ విస్తరణ, తూర్పు గోపుర నిర్మాణం, అన్విటి మండపం తదితర పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రతిపాదనలు, జిల్లా మంత్రులు సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే మంజూరైన రూ. 150 కోట్లకు అదనంగా ఇటీవల రూ. 99.40 కోట్లు విడుదల కావడంతో పనులను మరింత వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు.. .ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనుల్లో సుమారు 55 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించినట్లు విప్ తెలిపారు. తూర్పు గోపు రాన్ని సుమారు 95 అడుగుల ఎత్తుతో నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన కృష్ణశిలలను దశలవారీగా సమీకరిస్తున్నామని చెప్పారు. మిగిలిన శిలలను కూడా త్వరితగతిన తెప్పించి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అన్విటి మండపం విస్తరణ పనులను కూడా ప్రణాళిక ప్రకారం కొనసాగిస్తున్నామని, ఆలయానికి వచ్చే భక్తులకు త్వరిత దర్శనం కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సమీక్షలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పురోగతిపై ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారని పేర్కొన్నారు. వేములవాడలో పర్యాటక అభివృద్ధిలో భాగంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో రూ. 12 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన పార్కును ఇటీవల ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అలాగే పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 47 కోట్లతో రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, బద్ది పోచమ్మ ఆలయాన్ని సుమారు రూ. 10 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధూశేఖర భారతి స్వామి వారిని కలిసి ఇప్పటివరకు పూర్తైన అభివృద్ధి పనులను వివరించి, మిగిలిన పనులపై వారి సూచనలు, అనుమతులు తీసుకుంటామని వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు..రాజన్న ఆలయానికి ఇప్పటివరకు మొత్తం రూ. 249.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ స్పష్టం చేశారు.



# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



**కరీంనగర్ టౌన్,ఆగస్టు 4( ప్రజాజ్యోతి )** ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతిరాంపూర్ సెక్టార్ సంజయ్‌నగర్ క్లస్టర్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతల కోసం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో కవిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సమతుల్య ఆహారం తీసుకుంటూ, వైద్యుల సూచనల మేరకు వ్యాయామాలు చేయాలని సూచించారు. 43వ వార్డు కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య మాట్లాడుతూ శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ప్రతిరక్షకాలు తల్లిపాలలో సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. తల్లిపాలు తాగే పిల్లల్లో విరేచనాలు, శ్వాసకోశ వ్యాధులు, పోషకాహార లోపం వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని వివరించారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించినప్పటికీ, రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలను కొనసాగించడం శిశువు సంపూర్ణ ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. అలాగే తల్లిపాలు శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎంతో ప్రయోజనకరమని, ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, అధిక రక్తస్రావం తగ్గడం, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కవిత, 43వ వార్డు కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. అరుణ, బీసీ సతీష్, చైల్డ్‌లైన్ ప్రతినిధి సాయి, స్వప్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ**



**గంగాధర ఆగస్టు 04: (ప్రజా జ్యోతి):** 2026–27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ప్రక్రియలో చివరి విడత అయిన స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గంగాధర ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు.

గంగాధర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్సు లు

ప్రస్తుతం గంగాధర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్‌సి ఫిజికల్ సైన్స్, బి.ఎస్‌సి లైఫ్ సైన్స్, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, బి.ఏ తదితర కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**దోస్త్ ప్రక్రియ గడువు**

దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 6 నుంచి 11 వరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆగస్టు 6 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలలు, కోర్సులను ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 14 నుంచి 18 వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.

దోస్త్ ప్రక్రియ అనంతరం రిపోర్టింగ్ పద్ధతి

ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఆగస్టు 17, 18 తేదీల్లో ఇంటర్మీడియట్ ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టి.సి.)తో పాటు ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు వాటి జిరాక్స్ ప్రతులతో కళాశాలకు హాజరై కాలేజ్ కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కళాశాలలో కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంట్రా కాలేజ్ ఫేజ్--2 ద్వారా ఆగస్టు 20, 21 తేదీల్లో తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్ ద్వారా కళాశాల స్థాయిలో కోర్సు మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని, ఇందుకు సంబంధించిన సీట్ల కేటాయింపు ఆగస్టు 22న జరుగుతుందని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ ఫేజ్ చివరి అవకాశం కావడంతో ఇప్పటివరకు ప్రవేశాలు పొందని విద్యార్థులు వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేసి తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యాపకులు కొత్తకొండ రాములు, డాక్టర్ తిరుపతి, నాగజ్యోతి, మాధవి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు కు భూమిపూజ



**కరీంనగర్ కార్పొరేషన్, అగస్ట్ 4(ప్రజా జ్యోతి ):-** 59వ డివిజన్‌లోని కలెక్టర్ ఆఫీస్ ఆపోజిట్ రోడ్ వద్ద రూ. 10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ పనులకు, 60వ డివిజన్‌లోని పరివార్ బేకరీ రోడ్, రోడ్ నెం. 7, మసీదు సమీపంలో రూ. 10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు భూమి పూజ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ కార్పొరేటర్ మజీద్ హుస్సేన్, 60వ డివిజన్ కార్పొరేటర్ నసీం సుల్తానా ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, మున్సిపల్ అధికారులు,నాయకులు, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారులకు లబ్ధి కోసం చర్యలు తీసుకోండి

**– వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి**




**మంథని, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారులకు సంక్షేమ పథకాల ను చేరేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో చైర్మన్ లను వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతీ కోరారు. మంగళవారం వర్ధిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ ద్వి దశాబ్ది సన్నహాక సమావేశం లో మారుతి మాట్లాడుతూ 20 వసంతాల ఉత్సవం జరుపుకొను సందర్భంగా మంథని నియోజకవర్గంలో పోరుబాట పట్టిన ఉద్యమకారులు హాజరు కావాలన్నారు. 2006లో ఆవిర్భావమైన ఈ ఉద్యమ సంస్థ ప్రతినిధి బృందం రానున్న రెండు మూడురోజులు వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కేకే నేతృత్వం లోని కమిటీ సభ్యుల తో కలుస్తామన్నారు. ఉద్యమకారుల ఐక్య విన్నపం గా సబండ వర్గల మహ జన వినతి పతాక గా మంథని చౌరస్తా లో పోస్టర్ల ను ఆవిష్కరిస్తామని, ఫోటో ఎగ్జిబిషన్, ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బుధ, గురు శుక్రవారం రోజులు లో నిర్వహించే ఉద్యమకారుల సంక్షేమ బావుటా లో మంథని నియోజకవర్గ స్థాయి ఉద్యమ కారులు పాల్గొని సంఘీభావం గా నిలవాలన్నారు.

# ముస్తాబాద్ గ్రామపంచాయతీ భవనంపై రంగుల వివాదం సరికాదు



**ముస్తాబాద్, ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి ):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 60 లక్షల నిధులు మంజూరై ముస్తాబాద్ గ్రామపంచాయతీ భవనం నిర్మించబడింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ ప్రభుత్వ భవనాన్ని ఈరోజు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎవరికీ వారిగా రంగులు వేస్తూ కొత్త వివాదాలకు తెరలేపడం బాధాకరం. గ్రామ అభివృద్ధికి సంబంధించి ఎలాంటి కొత్త పనులు చేయకుండా, ప్రజల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టకుండా కేవలం భవనాల రంగుల విషయంలో గొడవలు సృష్టించడం వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. గ్రామపంచాయతీ భవనం ఏ ఒక్క పార్టీది కాదు, అది ప్రజల ఆస్తి. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. గ్రామ అభివృద్ధికి నిధులు తీసుకురావడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రంగుల పేరుతో అనవసర వివాదాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమో ప్రజలే ఆలోచించాలి. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, సంక్షేమమే అందరి ప్రధాన లక్ష్యంగా ఉండాలి కానీ రాజకీయ రంగుల వివాదాలు కాదు.

# మాదిగ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి:

**– తెలంగాణ మాదిగ ఉద్యమకారుల సమావేశం**



**హైదరాబాద్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి హైదరాబాదులో జరిగిన తెలంగాణ మాదిగ ఉద్యమకారుల సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ మాదిగ దండోర ఆధ్వర్యంలో దేవాని సతీష్ అధ్యక్షతన తెలంగాణ మాదిగ ఉద్యమకారుల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి మాదిగ ఉద్యమకారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలం గాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొన్న మాదిగ ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, వారి పేర్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సంక్షేమ చర్యలు అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లు, 250 గజాల ఇంటి స్థలాలు, పెన్షన్లు, బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన దళిత ఉపకులమైన మాదిగల విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి రాజ్యాంగంలోని ఆర్టికల్--46 స్ఫూర్తితో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు భూములు, గృహాలు, బావులు, వ్యవసాయానికి ఎద్దులు, మోటార్లు, భూమి లెవలింగ్ వంటి సౌకర్యాలు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే లావోణి పట్టా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించి, వాటిని విక్రయించే, కొనుగోలు చేసే హక్కులను ఇవ్వాలని కోరారు. ఈ అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అమలు జరిగేలా కృషి చేయాలని దేవాని సతీష్‌ను సమావేశంలో పాల్గొన్న నాయకులు కోరారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శులు గడియారం రత్నం, శానియా సుందర్, రామచంద్రం, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు గొర్రె రాజయ్య, టీఎంఆర్పీఎస్ నాయకులు జిన్నుజయరాజు, పెద్దిండ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి మౌలిక వసతులు కల్పించాకే డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి: యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి ):–** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధి చింతకుంటలో గత పది సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న 668 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వాస్తవ పరిస్థితిని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమీక్షించారు. పేదలకు ఇండ్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తూనే, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించిన తర్వాతే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఇండ్ల సముదాయాల వద్ద రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, త్రాగునీరు, లిఫ్టులు, విద్యుత్ కనెక్షన్లు వంటి అన్ని మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించిన తర్వాత మాత్రమే లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలి. గతంలో తాను నగరపాలక సంస్థలో మేయర్‌గా ఉన్నప్పుడు అప్పటి కలెక్టర్ గారి ఆలోచన మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతుల కోసం రూ. 4 కోట్ల రూపాయల నిధులు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయించినట్టు తెలిపారు. మళ్లీ ఇంకా కూడా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కావడానికి ఇంకా 20 నుంచి 25 కోట్ల రూపాయలు అవసరం పడతాయని గుర్తించినట్టు తెలిపారు. ఈ డబుల్ బెడ్రూమ్స్ పనులను పూర్తి చేయడానికి మౌలిక వసతుల సదుపాయాల కోసం ఇంకా 20 నుంచి 25 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి అన్ని మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేయాలని.. ఇందులో ఒక్కో బ్లాక్‌లో 84 అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు ఉండగా, ప్రతి బ్లాక్‌కు రెండు లిఫ్టుల ప్రొవిజన్ ఉన్నప్పటికీ కేవలం 8 మంది పట్టే ఒక్క లిఫ్టును మాత్రమే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఆరు అంతస్తుల భవనాల్లో నివసించే వారికి ఒక్క లిఫ్ట్ ఏమాత్రం సరిపోదని, తప్పనిసరిగా ప్రతి బ్లాక్‌కు రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పేద ప్రజలు లిఫ్టులు, భవన నిర్వహణ ఖర్చులు భరించే స్థితిలో ఉండరు కాబట్టి, ప్రభుత్వం లేదా నగరపాలక సంస్థ ఒక 'కార్పస్ ఫండ్' ఏర్పాటు చేసి, రాబోయే 5 సంవత్సరాల పాటు లిఫ్ట్ మరియు ఇతర నిర్వహణ బాధ్యతలు చూడటానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో పేదల కోసం 'క్యూర్' పద్ధతిలో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామన్న ఆలోచన తరహాలోనే, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో కూడా అమలు చేయాలి. కరీంనగర్‌లో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం దాదాపు 30 వేల నుంచి 40 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. సొంత స్థలం ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి, సొంత స్థలం లేని నిరుపేదలకు ఎలాంటి ఇండ్లు ఇవ్వకపోవడం చూస్తే పేద ప్రజలకు అన్యాయం చేయడానికి పూనుకున్నట్టు తెలుస్తుంది. కాబట్టి వెంటనే సొంత జాగా లేని పేదల కోసం నగరానికి దగ్గరి ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో బహుళ అంతస్తుల భవనాలు (డబుల్ బెడ్రూమ్ ఇండ్లు) నిర్మించి ఇవ్వాలి. దరఖాస్తు చేసుకున్న 30 వేల నుంచి 40 వేల మంది పేదలను వెరిఫై చేసి, అర్హులైన వారందరికీ ఈ సంవత్సరంలోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే మీరు ఇచ్చిన హామీలు, ఇందిరమ్మ ఇండ్లు బూటకపు మాటలుగానే మిగిలిపోతాయి. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా యంత్రాంగం డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పూర్తి స్థాయిలో వసతులు ఏర్పాటు చేయాలని, బలహీన వర్గాల పేద ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఇళ్లు అలాట్‌మెంట్ చేయాలని స్పష్టం చేశారు. ఐదు సంవత్సరాల వరకు వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఒక అధికారిని నియమించి, కార్పస్ ఫండ్ ద్వారా లిఫ్ట్ మరియు ఇతర మెయింటెనెన్స్ చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపైనే ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# వణుకు పుట్టిస్తున్న సెల్యూలైటిస్ వ్యాధి..

- కథలాపూర్ మండలంలో సెల్యూలైటిస్ కలకలం
- దోమకాటుతో వ్యాధి బారిన పడుతున్న వృద్ధులు
- దాదాపు పది మంది ఆసుపత్రిలో చికిత్స
- ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్న పంచాయతీల నిర్లక్ష్యం
- విష దోమలు, అపరిశుభ్రంతో పడకేసిన పారిశుద్ధ్యం



కథలాపూర్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకవైపు వర్షాలు కురుస్తుండటంతో పలు గ్రామాల్లో విష జ్వరాలు, దోమల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా.. సెల్యూలైటిస్ వ్యాధి వణుకుపుట్టిస్తోంది. మండలంలో వ్యాధితీవ్రత మరింత ఎక్కువగా ఉంది. దురదతో మొదలయ్యే ఈ వ్యాధి గాయంగా మారి ఇబ్బందులకు గురి చేస్తుంది. వారం రోజుల వ్యవధిలోనే పదుల సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల్లో చేరారు. దోమకాటు కారణంగా ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు సెల్యూలైటిస్ వ్యాధి బారిన పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తాండ్రియాల గ్రామానికి చెందిన సుమారు 9 మంది దోమ కాటు అనంతరం కాలు వాపు, ఎర్రబారడం, తీవ్రమైన నొప్పితో బాధపడుతూ ఆసుపత్రుల్లో చేరినట్లు సమాచారం. ఇందులో వైద్యులు కొందరికి వ్యాధి తీవ్రత ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉండడంతో శస్త్ర చికిత్స చేయడం, మరి కొందరికి సకాలంలో చికిత్స అందించడంతో వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. గ్రామాల్లో విష దోమలు విజృంభిస్తుండగా, సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గాల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త, నిల్వ ఉన్న మురుగు నీరు, పెరిగిన పిచ్చి మొక్కలు దోమలకు నిలయాలుగా మారినా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాల్సిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్లుగా వ్యవరిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కాగా మారుమూల గ్రామమైన తూర్తిలో ఇటీవల విష జ్వరంతో ఓ వ్యక్తి మరణించినట్లు ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక మరిన్ని ప్రాణాలు ప్రమాదంలో పడిన తర్వాత మేల్కొంటారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం విషయంపై స్థానిక ఎంపీడీఓను వివరణ కోరేందుకు సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైన అధికార యంత్రాంగం అప్రమత్తమై దోమల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వైద్యాధికారి, రచన.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబారిపేట.

సెల్యూలైటిస్ వ్యాధి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్. వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మారుతుంది. వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, మధుమేహం ఉన్నవారు దోమకాటు వల్ల సెల్యులిటిస్ ఇన్ఫెక్షన్లకు తొరగ గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రిని సంప్రదించండి.

# పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి



- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్

రాయికల్, ఆగష్టు 04 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు. రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు. యువత తమ ప్రతిభ, సేవా దృక్పథం, నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు. దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపేతానికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్,మోర చైతన్య,గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శివ,శ్రీకాంత్, సాయి,హరీష్, జలపతి,మధు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పెళ్లికార్డులో ప్రకృతిపై ప్రేమ

- కార్డులోంచి తులసీ మొక్క
- పర్యావరణానికి మేలు ఈ కార్డులు



కోనరావుపేట:ఆగస్టు.4(ప్రజాజ్యోతి) సాధారణంగా పెళ్లి కాగానే కార్డును బయట పడేస్తాం. కానీ ఈ కార్డునుబయట పడేయలేకుండా తయారు చేశారు.. కార్డును బయట పడేయకుండామట్టికుండీలో కార్డును పెట్టి పైన మట్టిని వేసి నీరు పోస్తే వారం రోజుల వరకు కార్డుమట్టిలో కరిగిపోయి అందులోంచి తులసి మొక్క బయటకు రావడం విశేషం. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మంచాల జ్ఞానేందర్ గుప్తా,వ్యాపారరీత్యా నిజామాబాద్ జిల్లాకేంద్రంలో ఉంటున్నాడు. నిరుపేదల కోసం సిరిసిల్ల,నిజామాబాద్, హైదరాబాద్ లో ఉచిత స్వర్గలోక యాత్ర వాహనాలు, బాడీ ఫ్రీజర్లు ."సమకూరుస్తున్న ఆయన కూతురు వివాహానికి వినూత్నంగా ఆలోచించాడు. పర్యావరణపరిరక్షణకు ఉపయోగపడే విధంగా కారును తయారు చేయించాడు. పెళ్లి అయినతర్వాత మంచిరోజు చూసుకుని ఆహ్వానపత్రికను మట్టితో కూడి పాత్రలో పెట్టాలని,వారంరోజులకు తులసిమొక్క వస్తుదని పేర్కొన్నాడు. పరావరణ పరిరక్షణ కోసంతనవంతుగా కృషి చేస్తున్నట్లు వివరించాడు.

## వల్లంపల్లిలో 70 గ్రాముల గంజాయి పట్టివేత.

మేడిపల్లి, ఆగస్ట్ 4 ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామ శివారులో గంజాయి అమ్ముతున్న బాణాల అరవింద్, ఆర్నె విగ్నేష్, చిట్యాల భరత్, పాలేమాకుల అరవింద్ లు గంజాయి అమ్ముతున్నారని పక్కా సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. నిందితులు గత కొంతకాలంగా గంజాయి త్రాగడం, అమ్మడం చేస్తున్నారని పక్కా సమాచారం తో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. నిందితుల దగ్గర నుండి 70 గ్రాముల గంజాయితోపాటు ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి, భీమారం రెండు మండలాలలో ఎవరైనా గంజాయి త్రాగిన అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

## జగిత్యాల జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

జగిత్యాల టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న 64 అంగన్‌వాడీ ఉపాధ్యాయురాల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మపురి, జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్టుల పరిధిలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఆగస్టు 7వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అంతర్జాలం ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలు, నిబంధనల కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా సంక్షేమ సూచించారు.

# అమృతం... తల్లిపాలు!

## –బిడ్డకు మొదటి టీకా ఐసీడీఎస్ సూపర్ వైజర్ శైలజ,



బీర్‌పూర్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): తల్లిపాలే బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయని, అవి బిడ్డకు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శైలజ, తుంగూర్ గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల (ఆగస్టు 1-7) ముగింపును పురస్కరించుకుని మంగళవారం జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు తప్ప మరేమీ ఇవ్వకూడదని, వీటికి ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. ఏడో నెల నుంచి ఇంట్లోనే శుభ్రంగా తయారుచేసిన పప్పులు, సిరిధాన్యాల మిశ్రమ ఆహారాన్ని అందిస్తూనే.. కనీసం రెండేళ్ల వయసు వచ్చే వరకు స్తన్యపానం కొనసాగించాలని సూచించారు. పాలివ్వడం వల్ల శిశువుల్లో రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, తల్లులకు రొమ్ము క్యాన్సర్, అలర్జీల ముప్పు తప్పుతుందని వివరించారు. ప్రతి గర్భిణి, బాలింత ఈ విషయాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవీఓ, గ్రామ కార్యదర్శి, జీపీఓ, వార్డు సభ్యులు శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను నోటీసుల జాప్యంపై జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆగ్రహం



జగిత్యాల టౌన్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను నోటీసుల పంపిణీలో జరుగుతున్న జాప్యంపై జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి––శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగాన్ని ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ప్రజలకు చేరాల్సిన ఇంటి పన్ను నోటీసులను పంపిణీ చేయకుండా, ఇంకా కార్యాలయంలోనే అట్టే పెట్టడాన్ని ఆమె గుర్తించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ ఆదాయానికి గండిపడేలా వ్యవహరించడం సరికాదని మందలించారు. సిద్ధంగా ఉన్న నోటీసులను వెంటనే వార్డుల వారీగా ప్రజలకు పంపిణీ చేయాలని, పన్ను బకాయిల వసూళ్లను మరింత వేగవంతం చేయాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు పన్నుల వసూళ్లే కీలకమని, ఇందులో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.

# జగిత్యాలలో ఉద్రిక్తత: విద్యార్థుల మృతిపై రహదారిపై బైఠాయించిన బంధువులు

జగిత్యాల టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థులు నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటన మంగళవారం జగిత్యాలలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా, తాము ఆసుపత్రికి రాకముందే మృతదేహాలకు శవపరీక్ష (పోస్టుమార్టం) ఎలా నిర్వహిస్తారంటూ మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న టీఆర్‌నగర్ కాలనీ వద్ద బాధితులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. రహదారిపైనే బైఠాయించి రాస్తారోకో చేపట్టడంతో ఉభయ జిల్లాల వైపు వెళ్లే వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశ్ తమ సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి, ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసుల నచ్చజెప్పడంతో బాధితులు ధర్నా విరమించగా, అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.





# మానవత్వం చాటుకున్న మంత్రి అడ్లూరి.. బాధితులకు అడుగడుగునా అండ!

**– ప్రమాద సమయం నుంచి అంత్యక్రియల వరకు అధికారుల అప్రమత్తం**

**– మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం**

**– తక్షణ సాయంగా రూ. 25 వేల నగదు అందజేత**

జగిత్యాల టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరోమారు తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విషాద మరణంపై ఆయన తక్షణమే స్పందించారు. ప్రమాద వార్త తెలిసినప్పటి నుంచి అంత్యక్రియలు ముగిసే వరకు జగిత్యాల జిల్లా అధికారులను అడుగడుగునా అప్రమత్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలిచారు. జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్‌కు చెందిన సుశాంత్ (4వ తరగతి), నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌కు చెందిన విష్ణు (5వ తరగతి) మల్యాల ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. కాగా, సోమవారం నాడు వారు బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యార్థుల మృతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, తానే స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం ఆయన అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ, నిరంతరం ఫోన్ ద్వారా అధికారులతో సమీక్షిస్తూ బాధితులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మృతదేహాలను జగిత్యాల ఆసుపత్రి నుండి వారి స్వగ్రామాలకు తరలించడానికి ప్రభుత్వం తరఫున అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. అలాగే తక్షణ సహాయం కింద రూ. 25,000 నగదును బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబాలు కోలుకునేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, అర్హతను బట్టి కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రమాదం జరిగిన కష్టసమయంలో స్పందించి, అంత్యక్రియలు పూర్తయ్యే వరకు బాధ్యతాయుతంగా వ్యవహరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీసుకున్న చర్యల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. బాధితులు మంత్రి మానవత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.



## భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భరోసా

సారంగాపూర్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన పస్తం పరమేష్, స్వప్న (అక్కాతమ్ముడు)ల ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆ ఇంటిని స్వయంగా పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తక్షణ సహాయంగా ప్రకృతి వైపరీత్యాల కింద రూ. 1,20,000 నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామ నాయకులు, అధికారులు నిరుపేదలు, గుడిసెలు, ఇళ్లు కూలిపోయిన వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎల్3 లో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వవద్దని సూచించారు. ఇప్పటికే గోడల నిర్మాణం పూర్తయి రేకులు వేసుకొని ఉంటున్న వారికి స్లాబ్ కోసం రూ. 2 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు. ,



మొదటి దశలో 3500 ఇళ్లు, రెండవ దశలో 2000 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వహీదు, ఎంపీడీవో నీరజ, ఎంపీఓ సలీం, సర్పంచ్ రాధారాజు, ఉపసర్పంచ్ ప్రభాకర్, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, సొల్లు సురేందర్, వివిధ గ్రామాల సర్పంచులు అరుణ శేఖర్, శేఖర్, రుషేంద్రశంకర్ రెడ్డి, జ్యోతి శ్రీనివాస్, మహేష్, శేఖర్ గౌడ్, నాంపల్లి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.